
# రంగా, ఎం.ఏ.

వేమూరు స్టేషనులో రైలు ఆగింది.

చిన్న పెట్టెలో నేను ఒక్కడినే వుంటం చూసి నా పెట్టెలోకే వచ్చాడు ఒక పెద్దమనిషి. పెద్దమనిషల్లే కనిపించాడు, పెద్దమనిషే గామాల్ను అనుకున్నాను అప్పుడు.

నాకు సందేహించటానికి ఏమీ కనిపించలేదు. చక్కగా దుస్తులు వేసుకున్నాడు. గడ్డం మీసం చక్కగా పెంచాడు. కళ్లజోడు పెట్టుకున్నాడు. మోకాళ్ళవరకూ లాల్చీ తొడుక్కున్నాడు. అద్దకంవేసిన ఖద్దరు వుత్తరీయం వల్లెగా వేసుకున్నాడు. చేతిలో ఏదో పుస్తకంగూడా పట్టుకున్నాడు.



అతన్ని నా పెట్టెలో ఎక్కవొద్దంటానికి నా కేమీ హక్కులేదు. తెలియని ఆసామి అయితే ఈ పెట్టెలో ఎక్కగూడదు పోవయ్యా అనేవాడినే.

పిల్లలమర్రి బాలకృష్ణశాస్త్రి

చదువుకున్న మొహంతో వస్తే ఎక్క కూడదని ఎట్లా అంటాను ? అయినా మరీ మోటమొద్దు కాదుకదా అని నాలో నేనే సంజాయిషీ చెప్పుకున్నాను. పెట్టెలో ఎక్కిన తర్వాత "కూచోండి" అని కూడా ఆహ్వానించాను.

"మీ రెందాకా ?"

"తెనాలి — మీరు ?"

"తెనాలే."

"ఆ గ్రంథం చూసిస్తాను ఒకసారి ఇస్తారు ?" అన్నాను.

అడగ్గానే ఇచ్చాడు. అట్ట తెరవగానే 'రంగా, యం. ఏ.' అని ఇంగ్లీషుతో రాసి వుంది. దాన్నిండా చిత్రపటాలు వున్నాయి. అవన్నీ బెంగాలీ ఆర్టుకు సంబంధించినవి. బొమ్మలన్నీ తీరిగ్గా చూచాను.

"ఈ బెంగాలీ ఆర్టును గురించి మీ అభిప్రాయం ఏమిటి ?" అన్నాను.

"చాలాగొప్ప ఆర్టు — సందేహం ఏమిటీ ?"

"నామట్టుకు నేను వాటిల్లో గొప్పతనం ఏమీ గ్రహించలేకుండా వున్నా. అష్టవంకర్లగా చెట్లూ; క్షయరోగికివలె కాళ్ళూ చేతులూ, పీలగా ఒక ఆడ బొమ్మా; వంకర్లు తిరిగిన వేళ్లూ; కోడి నిద్రపోతున్నట్టుగా కళ్ళూ — చూచిన కొద్దీ భరించలేకుండా వున్నాను ఈ బెంగాలీ ఆర్టు."

"మొదట్లో కళలో ప్రవేశం లేని మనిషి చూస్తే అట్లాగే అనిపిస్తుంది. కాని వాటిలో రసం గ్రహించటం మొదలు పెడితే గొప్పతనం తెలుస్తుంది." అన్నాడు తనకు మంచి ప్రవేశం వున్నట్టు సూచిస్తూ.

"తమకేం వుద్యోగం ?" అన్నాను

"నాకు వుద్యోగాలమీద ఆసక్తి లేదు."

"పుస్తకంలో 'రంగా' అని వుంది తమ పేరే అనుకుంటాను."

"అవును."

"తమకు యం. ఏ. లో సబ్జక్టు ఏమిటీ ?"

"ఏదో లిటరేచరు వెలిగించాలెండి. ఏమిటీ — ఎందుకూ కొరగావు ఈ చదువులు."

"తమరేం చేస్తూవుంటారు ?"


"ఏదో కళోపాసన చేస్తూవుంటాలెండి."

"తమరుకూడా సొంతంగా బొమ్మలు గీస్తూ వుంటారా ?"

"కొద్ది కొద్దిగా — ఇప్పుడిప్పుడే."

"మీరు గీసిన బొమ్మ లేవయినా వున్నయ్యా ఇప్పుడు మీ దగ్గర ?"

"ఆటే గియ్యలేదు ఇంకా. నేను ఈ ఆర్టు రెండు మూడు నెలలనుంచే ప్రారంభించాను-అదివరకు ఎక్కువగా పాయిట్రీలో కృషి చేస్తూ వుండేవాణ్ణి."



వీ డెవడో పిడుగల్లే వున్నాడు — ఇంకా ప్రపంచాన్ని ఇల్లాంటి గొప్ప గొప్ప వాళ్లను శీతకన్నుతో చూసే చెడ్డ అభ్యాసంలో వుంది—అనుకున్నా.

"తమ పేరు నేనెన్నడూ విననందుకు నాకు చాలా చింతగావుంది" అన్నా.

"అందరి మోస్తరుగా ఆడే సొంత డబ్బా వాయించుకొని బయటకు రావటం నాకు చేతగాదండి. దానికి గూడా కొంత సాహసం, నేర్పూ వుండాలి — ఏమంటారు?"

"తప్పకుండా" అన్నాను.

* * *

ఇంతలో రైలు తెనాలి స్టేషనులో ఆగింది. ఇద్దరం రైలు దిగాం. దిగటం తోనే ఎవడో నాతో వస్తున్న కళోపాసకుని చాలా అగౌరవంగా పలుకరించాడు.

"ఏంరా! రంగాచార్లు! — మరిచిపోయినా — యక్స్యూజు మి — రంగా యం. ఏ. అనాలి గామాల్సు — దాని దుంపతెగ — రాసి మొహాన న్నా కట్టుకోరాదూ? — మాకు జ్ఞాపకమున్నా వుంటుంది — మొదట నుంచీ ముదుంటి రంగాచార్లు!' అని పిలవటం అలవాటాయెను — యక్స్యూజు మి — అయితే, ఏమిటి గిరాకీ, కొత్త వేషంతో బయలుదేరావు తెనాలికి — చిత్రకళ మీదగాని, పొయట్రీమీద గాని లెక్చర్లు ఇవ్వమని ఎవరన్నా పిలిపించారా ఏమిటీ—" ఒక్క బిగిన ఈవిధంగా అనాలిసిన మాటలన్నీ అన్నాడు.

రంగా యం. ఏ. చిన్నబుచ్చుకుని

కోపంగా చూస్తూ "ఏమిటోయి !— పెద్దా పిన్నా ఉన్నారని లేకుండా, వేళా పాళా లేకుండా, ఎప్పుడూ యకచకాలేనా ? మనిషి అయినవాడికి కొంచం బుద్ధి వుండాలి." అన్నాడు.

"పోరా !—రంగా యం. ఎ.— వెధవ ఫస్టుఫారం గ్రాడ్యుయేటు !— పోరా !"

రంగా యం. ఎ. వాణ్ణి కొట్టబోయినాడు. నేను విడదీసి ఇవతలకు తీసుకు వచ్చాను.

"చూడండి—వాడు ఎట్లా పేలి పోతున్నాడో ! వాడికి మానర్సు చిల్లిగవ్వంతేనా తెలుసు నంటారూ ?" అన్నాడు.

"ఎబ్బె ఎందుకంటాన్నూ ?" అన్నాను, నాకు ఈ రంగా యం. ఏ. గాడితో తగాదా ఎందుకని.

ఇద్దరం రైలు వంతెన దాటినచ్చాం. ఇక ఎవరి దారిన వాళ్లం పోవచ్చును కదా అని అనుకున్నాను.

"మీరు బండి చేసుకుంటూరా ?" అన్నాను.

"చేసుకుందాం" అన్నాడు.


"మీరు మాట్లాడుకోండి మా ఇల్లు దగ్గిరే. నేను నడిచి వెళ్ళుతా" అన్నాను.

"మీరు నడుస్తే నేనూ నడుస్తా" అన్నాడు.

ఆ రోజు మంచి అపశకునంలో బయలుదేరాను గామున్న లే పోతే ఈ రంగా యం. ఏ. ఎందుకు దాపరిస్తాడు — అనుకున్నా.

కొంత దూరం కలిసి నడిచాం. రంగా యం. ఏ. అర్ధాట్టుగా ఆగి "చూచారా, ఆ దృశ్యం !" అన్నాడు.

రోడ్డు పక్కగా ఒక చిన్న జాజి కాయ పెట్టె మీద ఒక బక్కచిక్కిన మనిషి కూర్చున్నాడు. చేతులు నాముకః పేలకల్లాగా మోకాల మీద వేళ్లాడుతున్న చొక్కా ఒంటి తొడుక్కున్నాడు. ఇంకా [illegible] వేసినట్టు పంటిన్నీ, [illegible], చిరుగులు చాలా వున్నా ఆ [illegible], ముందు ఇంకో జాజికాయ పెట్టెమీద సగం కుళ్ళిన మామిడికాయలు 15, 16 చక్కగా — కుళ్ళిన భాగం సాధ్యమైనంతవరకూ కనబడకుండా—పేర్చబడి వున్నాయి. పక్కని నేలమీద ఇంకా మరీ జీర్ణించిన చీరె కట్టుకొని ఒక ఆడమనిషిగూడా వుంది. బహుశా అతని భార్యగావచ్చును. భర్తకుండాలిసిన ఠీవితో అతను ఆ చిన్న జాజికాయ పెట్టెమీద కూర్చుని, ఆ చిన్న దుకాణాన్ని మానేజీ చేస్తూవుంటే, భార్య కుండాలిసిన నమ్రతతో ఆమె నేలమీద కూర్చుని చంటిపిల్లకు పాలిస్తున్నది. అప్పుడప్పుడు భర్తవంకా, దారినిపొయ్యే వాళ్ళవంకా, దీనంగా




''ఇదేమిటి! ముందే శుభం వేసి ప్రారంభిస్తున్నారు! కొత్త టెక్నిక్కా?''
''అది కాదండి, ఇదే తప్ప మిగిలిందంతా సెన్సారులో కట్ చేసేసారు.''

ఈ పళ్ళు ఎవరన్నా కొంటారా అన్నట్లుగా చూస్తూ కూర్చుంది. అతను ''నీవు ఆడదానివి నీకేం తెలుసు అమ్మటం'' అన్నట్టుగా భార్యవంకనూ పళ్ళు అమ్ముడుపోయినా పోక పోయినా తనకు లెఖ్ఖ లేదన్నట్టుగా బజారు వంకనూ చూస్తున్నాడు.

''చూచారా ఆ దృశ్యం? మనం చిత్రించాలంటే ఇట్లాటి దృశ్యాలూ నోటు చెయ్యాలె ముందు. కళ్ళు మూసుకుని వూరికే దారి వెంబడి పోతూవుండేవాడు ఎప్పుడూ మంచి చిత్రకారుడు కాలేడు. నేను సామాన్యంగా ఇట్లాటి దృశ్యాలను మనస్సులో నాటించుకోకుండా పోను—చూశారా!''అన్నాడు రంగా యం.ఏ.

నేను ఈ పిచ్చివాడికి జవాబు చెప్పేదేమిటి అన్నట్టుగా నిల్చున్నాను.

రంగా యం.ఏ. నేనూ ఆ దుకాణం ముందర ఆగి చూస్తూ వుంటే భార్యాభర్తలు ఇద్దరూ 'నిజంగా పళ్ళు కొంటారా ఏమిటి!' అన్నట్టుగా సందేహంగా మా వంక చూచారు.

రంగా యం.ఏ. సరాసరి పళ్ళ దుకాణం దగ్గరకు వెళ్ళి పళ్ళు బేరం ఆడాడు. పళ్ళు బాగుండలేదు రావయ్యా అంటే వినిపించుకోలేదు. వాడు పళ్ళు డజను పావలా చెప్పాడు. రంగా యం.ఏ. పావుగంట బేరం ఆడి చివరకు అర్ధణా తగ్గించాడు. డబ్బిచ్చి డజను పళ్ళు కొన్నాడు. నేను నిర్ఘాంతపోయి చూచాను. వాడు

ఆ కుళ్ళిపోయిన పళ్ళు అంత పెట్టి కొంటూవుంటే, పళ్ళు వుత్తరీయంలో వేసుకొని నన్ను కలుసుకున్నాడు.

"ఎందుకండీ ఆ కుళ్ళిపోయిన పళ్లు? అవి తింటే కలరా వస్తుంది." అన్నాను.

నా మాట వినిపించుకోకుండా పెద్ద ఘనకార్యం చేసిన వాడిలాగా పొంగిపోవటం మొదలు పెట్టాడు.

మళ్ళీ గట్టిగా "అట్లా కుళ్ళిన వాటికి అంత ధర కూడా పెట్టా రెందుకు?" అన్నాను.

"నేనేం తెలివి తక్కువవాణ్ణి అనుకున్నారేమిటి?—అవి అంత ధర పెట్టి కొందామనే కొన్నాను.– ఆ దంపతులకు ఏదన్నా సహాయం చెయ్యాలని అట్లా చేశాను."

"సహాయం చెయ్యాలని వుంటే వూరికే దానం చెయ్యగూడదూ తోచిందేదో?"

"వాళ్ల సంగతి మీరు బాగా గ్రహించ లేదు—వూరికే దానం చేస్తామంటే. వాళ్ళు సామాన్య బిచ్చగాళ్ల లాగా. పుచ్చుకోరు. ఏదో కష్టపడి సంపాదించినట్లు వుండాలె."

రంగా యం.ఏ. కు మెదడు బొత్తిగా పని చెయ్యడం మానలేదు గాని అష్టవంకరలుగా పనిచేస్తూన్నట్లు స్పష్టమయింది. "అంత సహాయం చెయ్యాలని వుంటే పావుగంట బేరం ఆడటం ఎందుకు?" అన్నాను.

అట్లా బేరం చేసికొనకపోతే వాళ్లకు అమ్మినట్లు సంపాదించినట్టు సంతోషం వుండదు." జవాబు మటుకు చాలా తెలివి తేటలుగా వుంది.

ఇంతలో ఒక మలుపు తిరిగాం అక్కడ సైడుకాలువ వంతెన వుంటే ఆ కాయలన్నీ ఎవరికీ కనపడకుండా ఆ వంతెనలో వదిలేశాడు. ఇక రంగా యం. ఏ. ఏం చేసినా నేను ఆశ్చర్య పడ నక్కరలేదు. ఏమిటిది అని అడుగుతే కారణం చెప్పగల సామర్ధ్యం గూడ వుంది అని వూరుకున్నాను.

అతనే "చూచారా! కుళ్ళిన పళ్ళు ఏం చెయ్యటానికి కొన్నానో?" అన్నాడు.

"ఇంత దూరం మోసి పారెయ్యట మెందుకూ?—అక్కడే పారెయ్యక పోయినారూ?' అన్నాను.

"వాళ్లు చూస్తూవుండగా కొని అట్లా పారేస్తే. వాళ్లేమనుకుంటారు— మనం దానా ధర్మం చెయ్యటానికి కొన్నామని వాళ్ళు గ్రహించుకుని, మనస్సులో చాలా నొచ్చుకొంటారు. అందుకని నాకు అట్లా చెయ్యటం ఇష్టం లేక పోయింది — ఎప్పుడో వాళ్ళిద్దరినీ ఒక చిత్రపటంలో గీశేస్తాను - నాకు ఒక మంచి సబ్జక్టు సప్లయి చేసినందుకు వాళ్ళను థాంకు చెయ్యాలి." అన్నాడు.

ఆందాకా వచ్చిన తర్వాత రంగా యం.ఏ. తో కలసిపోవటం అపాయకరమని గుడ్ బై కొట్టి వేరుదారి తొక్కాను.